విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల సోమవారం 10 జనవరి 2025 పేజీలు : 4 వేల : 2.00


## రాష్ట్రాలకు కేంద్రం సహకరించడం లేదు



కేంద్రం మాకు సహకరించడం లేదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కేరళలో రేవంత్ మాట్లాడుతూ ఇతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు కేంద్రం సహకరించడం లేదు. దక్షిణాది రాష్ట్రాల మీద ఎందుకు వివక్ష అంటూ నిలదీశారు. దక్షిణాది రాష్ట్రాలకు ప్రధాని మోడీ ప్రమాదకరం అన్నారు. దక్షిణాది రాష్ట్రాల ప్రజలు ఏకం అవ్వాల్సిన అవసరం ఉంది. వన్ నేషన్ - వన్ ఎలక్షన్ రాష్ట్రాల హక్కులను హరించేలా ఉందని రేవంత్ మండిపడ్డారు.

## ట్రంప్ కు మరో ఎదురుదెబ్బ

## ఆ విషయంలో షాకిచ్చిన జడ్జి




అ మెరికా ఇతర దేశాలకు చేస్తున్న సేవలు, సహాయక చర్యలు ఎంత మాత్రం కొనసాగించేది లేదని, టాక్స్ పేయర్స్ మనీతో విదేశాలకు సహాయం చేయడం వలన తమ దేశానికి నష్టం వాటిల్లుతుందని, ఆ సేవలను రద్దు చేయాలని ట్రంప్ ఆర్డర్ చేశారు. అందులో భాగంగా మొత్తం 10 వేల ఉద్యోగులను తిరిగి యూఎస్ రప్పించేందుకు రంగం సిద్ధం చేశారు. ముందుగా 2,200 కార్మికులను 30 రోజుల సెలవుతో యూఎస్ రావాలని ఆదేశించారు. నెల రోజుల తర్వాత వారి ఉద్యోగాలు తొలగిస్తారు. ఇప్పటికే 500 మంది ఉద్యోగులను అడ్మినిస్ట్రేషన్ లీవ్ లో ఉంచిన ట్రంప్ ప్రభుత్వం.. తాజాగా మరో 2,200 కార్మికుల లీవ్ పై ఆర్డర్ చేసింది. దీనిపై శుక్రవారం కోర్టులో వాదనలు జరిగాయి. ట్రంప్ అమెరికా రాజ్యాంగాన్ని ఉల్లంగిస్తున్నారని, దీని వలన వేల మంది ఉద్యోగులు రోడ్డున పడతారని జడ్జి వ్యాఖ్యానించారు. ఈ విషయంలో కోర్టు జోక్యం చేసుకోకపోతే సరిచేయలేని నష్టం జరుగుతుందని, కోర్టు జోక్యం వలన ప్రభుత్వానికి ఎలాంటి నష్టం జరగదని అన్నారు. ఫిబ్రవరి 14 వరకు ఉద్యోగులకు ఇవ్వాల్సిన సెక్యూరిటీ గ్యారెంటీ, వేతనాలు ఎప్పటిలాగే ఇవ్వాలని, ఒక్క ఉద్యోగిని కూడా అడ్మినిస్ట్రేషన్ లీవ్ లో పంపడానికి వీలు లేదని ఆదేశించింది. తమ ఉద్యోగాలు పోతే కుటుంబాలు రోడ్లపైన పడతాయని, భవిష్యత్తు అంధకారం అవుతుందని యూఎస్ ఎయిడ్ ఉద్యోగులు ఆందోళన చెందుతున్న వేళ.. జడ్జ్ ఆర్డర్ ట్రంప్ నిర్ణయానికి చెంపపెట్టులాంటిది. ఇటీవలే అమెరికా పౌరసత్వం (సిటిజన్ షిప్) పై ట్రంప్ ఇచ్చిన ఉ త్తర్వులకు బ్రేక్ పడిన విషయం తెలిసిందే.

## అభివృద్ధి పనులను స్పీడప్ చేయాల కలెక్టర్ మనుచౌదరి




పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులను స్పీడప్? చేసి మార్చి చివరి నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ మనుచౌదరి అధికారులను ఆదేశించారు. సిద్దిపేట కలెక్టరేట్ లో పంచాయతీ రాజ్, డీఆర్డీఏ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపడుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీలు, అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవనాలు, మరుగుదొడ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. మట్టిరోడ్డుతో ఇబ్బంది పడుతున్న ప్రాంతాలను గుర్తించి మొదటి ప్రాధాన్యతగా పనులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీవో జయదేవ్ ఆర్యా, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు

## మహా కుంభమేళాలో భక్తులు

## 50 కోట్లు దాటే సూచనలు



ఉ త్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు కోట్లాది మంది భక్తులు తరలివస్తున్నారు. మొత్తం 45 రోజుల పాటు జరిగే ఈ మహా కుంభమేళాకు 40 కోట్ల నుంచి 45 కోట్ల మంది భక్తులు హాజరవుతారని ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం అంచనా వేసింది. అయితే అధికారుల అంచనాలకు మించి.. మహా కుంభమేళా ప్రారంభం అయిన 26 రోజుల్లోనే ఈ సంఖ్య 40 కోట్లు దాటింది. ఈనెల 26వ తేదీతో ముగియనున్న మహా కుంభమేళాకు మరికొన్ని కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే మొత్తంగా కుంభమేళాకు వచ్చే భక్తుల సంఖ్య 50 కోట్లు దాటే సూచనలు కనిపిస్తున్నాయని.. యూపీ అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో మరిన్ని చర్యలు చేపడుతున్నారు. రోజూ కోట్ల మంది భక్తులు వచ్చి.. గంగా, యమునా, సరస్వతి నదులు కలిసే త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. జనవరి 13వ తేదీన మహా కుంభమేళా ప్రారంభం అయింది. ఈనెల 26వ తేదీన మహా శివరాత్రి నాడు మహా కుంభమేళా ముగియనుంది. మకర సంక్రాంతి, మౌని అమావాస్య, వసంత పంచమి సందర్భంగా త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసేందుకు కోట్లాది మంది భక్తులు పోటెత్తారు. ఈ నేపథ్యంలోనే జనవరి 13 వ తేదీ నుంచి 26 రోజుల వరకు 40 కోట్ల మంది భక్తులు ప్రయాగ్‌రాజ్‌లో స్నానాలు ఆచరించారు. ఈ మహా కుంభమేళాకు మన దేశం నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా చాలా మంది వచ్చి పుణ్యస్నానాలు చేస్తున్నారు. నిత్యం సరాసరి 40 లక్షల మంది త్రివేణి సంగమంలో స్నానాలు చేస్తున్నారు. ఇంకా మహా కుంభమేళా ముగిసేందుకు 18 రోజుల సమయం ఉండగా.. ఈ సంఖ్య మరింత పెరుగుతుందని అధికారులు అంచనాలు వేస్తున్నారు. భక్తుల రద్దీ చూస్తుంటే ఈసారి మహా కుంభమేళాలో 50 కోట్ల మందికిపైగా భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి రికార్డు సృష్టించే అవకాశాలు ఉన్నాయని ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలోనే స్కూల్ స్టూడెంట్స్‌కు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఫిబ్రవరి 12వ తేదీ వరకు ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించాలని యూపీ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది. ఇక మకర సంక్రాంతి సందర్భంగా ఒక్కరోజే 3.5 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలు చేశారు. పుష్య పూర్ణిమ నాడు 1.7 కోట్ల మంది త్రివేణి సంగమంలో స్నానం చేశారు. మరోవైపు.. జనవరి 30, ఫిబ్రవరి 1వ తేదీల్లో 2 కోట్ల మంది మహా కుంభమేళాకు చేరుకున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 5వ తేదీన త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేశారు. అంతకుముందు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా కూడా మహా కుంభమేళాలో స్నానం ఆచరించారు. రేపు (ఫిబ్రవరి 10వ తేదీ)రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మహా కుంభమేళాకు రానున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## కాళేశ్వరం క్షేత్ర అభివృద్ధికి మాస్టర్ ప్రణాళిక



ప్రసిద్ధ కాళేశ్వరం క్షేత్రంను మాస్టర్ ప్రణాళికతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ రూపొందించి నిధులు మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. మహా కుంభాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి మాట్లాడారు. ఉత్తర భారతంలో గల కాశి, కేదార్ నాథ్ లో గల శివుడి క్షేత్రాల కంటే కాళేశ్వరం క్షేత్రం పాశస్త్యం కలదిగా పురాణాలు చెబుతున్నాయని, గోదావరి, ప్రాణహిత నదుల సంగమంతో త్రివేణి సంఘమంగా ప్రసిద్ధి చెందడంతో పాటు అంతర్వాహినిగా సరస్వతి నది వెలసిందన్నారు. మే నెల 15వ తేదీ నుండి సరస్వతి నది పుష్కరాలు 12 రోజుల పాటు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. కాళేశ్వర క్షేత్రంలో అన్ని సౌకర్యాలు కల్పించడంతోపాటు అభివృద్ధి చేసేందుకు మహారాష్ట్ర, చత్తీస్గఢ్ ప్రభుత్వాల సహాయం తీసుకుంటామని చెప్పారు. మూడు రాష్ట్రాలకు కూడలిగా ఉన్న కాళేశ్వరంనకు ప్రతిరోజూ భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారని, పుష్కరాలకు లక్షల సంఖ్యలో భక్తులు వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తారని భావిస్తున్నట్టు తెలిపారు. కాళేశ్వరం క్షేత్రం అభివృద్ధికి 25 కోట్లు వివిధ శాఖల ద్వారా మంజూరు చేసినట్లు అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయన్నారు.

# అపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**–40 ఏళ్లకు పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక..**

**జమ్మికుంట, ఫిబ్రవరి 09( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట జడ్పీ హైస్కూలు పాఠశాలకు చెందిన 1983 – 84 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆదివారం 5వ వార్షికోత్సవ వేదిక గురువులకు సన్మానాన్ని నిర్వహించారు. విద్య నేర్పిన గురువులు విద్యాసాగర్, రాఘవులు, శంకరయ్య లను స్వాగతించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాల్యం నాటి జ్ఞాపకాలను విద్యార్థులు గుర్తు చేసుకున్నారు. బాల్య మిత్రుల ఆటపాటలు ఆకట్టుకున్నాయి 1983 – 84వ పదవ తరగతి బ్యాచ్ కు చెందిన ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులను ఈ సందర్భంగా సన్మానించారు . ఈ సందర్భంగా మాజీ జెడ్పి చైర్పర్సన్ కనుమల్ల విజయమాట్లాడుతూ నేడు విద్యా విషయంలో తల్లిదండ్రుల విధానం మారిందన్నారు. నాడు ప్రభుత్వ వసతి గృహాల్లో ఉంటూ పాఠశాలలో విద్యాభ్యాసం చేసేవారని నేడు కార్పొరేట్ కళాశాలలో విద్యాభ్యాసం చేయిస్తున్న పిల్లలు తల్లిదండ్రులకు దూరమవుతున్నారన్నారు. దీంతో బాల్యం నుంచే పిల్లలు తల్లిదండ్రులకు దూరమవుతున్నారన్నారు. కుటి బికులు బంధువుల విషయంలో ప్రేమ,ఆప్యాయత పెరగాలన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థిని విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. పలువురు గురువులు లేవలేని స్థితిలో ఉండగా విద్యార్థులే వేదికపైకి తీసుకెళ్లారు. బాల్య మిత్రులు అపూర్వ కలయిక. 1983– 84 బాల్య మిత్రుల సేవాసమితి ప్రతినిధులు సంపత్ రావు, మంద వెంకటరెడ్డి, కనుమల్ల గణపతి, వట్టేపల్లి శ్రీనివాస్, గుండా సురేందర్, బత్తిని సాంబయ్య, ఎదులాపురం నరేందర్, వట్టెపల్లి ప్రకాష్, మట్ట వాసుదేవ రెడ్డి, గుడిమల్ల బలరాం, రావికంటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ కోఆర్డినేషన్ మీట్ మెడా శ్రీనివాసరావు



**నిజాంపేట్, ఫిబ్రవరి9(మన వార్త ప్రతినిధి రాజు)**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ టీం ఆధ్వర్యంలో అనేక రాజకీయ పార్టీలను అదేవిధంగా వివిధ వృత్తి వ్యాపారులు ఉద్యోగంలో ఉన్న కమ్మ సోదరీ సోదరీమణులను ఒకే గూడు కిందికి తీసుకురావాలని ఉద్దేశంతో ప్రపంచవ్యాప్తంగా ఏర్పాటు చేయబడిన కమ్మ గ్లోబల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు, సంస్థ యొక్క దశ దిశ గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ జెట్టి కుసుమకుమార్ పాల్గొన్నారు. గతంలో హైదరాబాద్ ఎంసి హెచ్ గా ఉన్నప్పుడు కమ్మవారిది రెండో అతిపెద్ద కమ్యూనిటీ అని ఇప్పుడు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పడిన తర్వాత సింగిల్ లార్జెస్ట్ కమ్యూనిటీ కమ్మవారని విషయాన్ని గుర్తు చేశారు., సేవ, విద్య, వైద్యం, ఉపాధి, వ్యాపార, క్రీడ ఇలా అనేక రంగాల్లో ముందడుగులో కమ్మవారు ఉన్నారని అదేవిధంగా రాజకీయంగా కూడా మన పాత్ర కీలకం కావాలని పార్టీలకతీతంగా కమ్మవారు ఎక్కడున్నా వారిని గెలిపించుకునే బాధ్యత అదేవిధంగా సామాజిక స్పృహ తో సేవ కార్యక్రమాలు, ఉద్యోగ వ్యాపార అవకాశాలను పెంపొందించుకునేలా కార్యచరణ చేసుకోవాలని పిలుపునిచ్చారు. తదనంతరం ప్రగతి నగర్ లో వందలాదిగా స్వచ్ఛందంగా వచ్చిన కమ్మ సోదరులతో మెంబర్షిప్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ నిర్వహణ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు, మనతో మనం అంటూ కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో చక్రపాణి , బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి , కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్ , తెలుగుదేశం నాయకులు ఎడ్లపల్లి నాగేశ్వరావు , ప్రాంతీయ బిజెపి అధ్యక్షులునరేంద్ర చౌదరి, మరియు నేలకుడిటి శ్రీనివాసరావు, వేమూరి నాగేశ్వరరావు, రాజ్ కుమార్, విజయలక్ష్మి సుబ్బారావు, బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెలగపూడి శ్రీనివాసరావు, ప్రముఖ బిల్డర్ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రీడలకు పెద్దపీట..



**–క్రీడాకారులకు బహుమతులు అందజేత...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 09( మన వార్త ప్రతినిధి):**
గ్రామాల్లోని క్రీడాకారులను వెలికితీసేందుకు ఆర్ఆర్ లాంటి క్రికెట్ టోర్నమెంట్ లు ఉపయోగపడతాయని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం రోజున జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించిన ఫైనల్ మ్యాచ్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రదర్శన కనబరిచిన క్రీడాకారులను అభినందించి,బహుమతులను అందజేశారు. హెూరాహెూరీగా తలపడిన ఫైనల్ మ్యాచ్ లో విజేతగా కరీంనగర్ జట్టు,రన్నర్ గా హుజురాబాద్ జట్లు నిలిచాయి. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ క్రీడలకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని,యువకుల్లో క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నమెంట్ మరెన్నో నిర్వహించాలని దానికి నా వంతు సహాయ,సహకారాలు అందజేస్తానని తెలిపారు. క్రికెట్ తో పాటు ఇతర క్రీడలకు మరింత ప్రోత్సాహం అందజేస్తామని తెలిపారు. టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతీ క్రీడకారున్ని ప్రణవ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# పల్లె ప్రకృతి వనమా నక్కలు కాపురం చేసే గుప్పనా

**–నీరందించకపోవడంతో ఎండిపోతున్న మొక్కలు ...**

**–పాడుబడుతున్న పల్లె ప్రకృతి వనం పట్టించుకోని ఏకగ్రీవంగా ఎన్నుకున్న గత ప్రజాప్రతినిధులు,పంచాయతీ సెక్రటరీలు..**



**వాజేడు పిబ్రవరి 9 మనవార్త**
గత రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పల్లెల్లో ఆహ్లాదకరమైన హతవారణన్ని కల్పించాలని ఉద్దేశంతో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పల్లె ప్రకృతి వనలను ఏర్పాటు చేసింది. ములుగు జిల్లాలోని వాజేడు మండలం చంద్రుపట్ల గ్రామపంచాయతీలో పల్లె ప్రకృతి వనం కొరకు పేద రైతుల ఎండు మిరపకాయలు పోసుకునే కల్లలు చేసే భూమిని కబ్జా చేశామా,మొక్కలు నటమా,ఓదిలేసామా అన్నట్టు ప్రస్తుత పరిస్థితి కనిపిస్తుంది. చంద్రుపట్ల గ్రామపంచాయతీలో ఏకగ్రీవంగా ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటే గ్రామాన్ని అభివృద్ధి చేస్తారు అనే ఉద్దేశంతో ప్రజాప్రతినిధులను ప్రజలు ఎన్నుకుంటే పల్లె ప్రకృతి వనంను గత సర్పంచ్ ఇర్ప సమ్మక్క,ఉప సర్పంచ్ నరెడ్ల రమేష్ పట్టించుకోలేదని,ఎసవికాలంలో మొక్కలకు నీరు అందించలేదని,పార్కులో పిచ్చి మొక్కలను తీసివేయలేదని ఈలాంటి వాళ్లను ప్రజాప్రతినిధులుగా ఎన్నుకున్నామా అని గ్రామ ప్రజలు చర్చించుకుంటున్నారు. గతంలో ఉన్న గ్రామపంచాయతీ సెక్రటరీలు,ప్రస్తుత సెక్రటరీ రవీందర్ కూడ పల్లె ప్రకృతి వనం దగ్గరకు వచ్చి చూసారే తప్ప మొక్కలు పెరగడం లేదని,ఎండలకు చనిపోతున్న మొక్కలకు ఎసవికాలంలో ప్రతి రోజు నీరు అందించలేదని,పిచ్చిమొక్కలు శుభ్రం చేయడం తొలగించలేదని,మొక్కల పెరుగుదలకు ఎరువులు మందులు వేయలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రతి రోజు పల్లెప్రకృతి వనంను చూస్తూ ప్రక్కన ఉన్న రహదారిపై వ్యవసాయ పనులకు వేళ్తున్న గ్రామ రైతులు,కూలీలు పల్లె ప్రకృతి వనం చూస్తూ ప్రజల ఆహ్లాదకారం కొరకు,మొక్కలు పెరిగితే వృక్షాల కింద కూర్చొని చేదా తిరడం కొరకు ఏర్పాటు చేసారా,లేక నక్కలు సంసారం చేయడానికి ఏర్పాటు చేశారా విమర్శిస్తూ మాట్లాడుకుంటున్నారు. పల్లెప్రకృతి వనంను మండల అధికారులు కన్నెత్తి చూడలేదని గ్రామపంచాయతీ ప్రజలు ఆరోపిస్తున్నారు. చంద్రుపట్ల గ్రామపంచాయతీ పల్లె ప్రకృతి వనంను జిల్లా అధికారులు, జిల్లా పంచాయతీ దేవరాజ్ పల్లెప్రకృతి వనంపై దృష్టిసరించి పిచ్చి మొక్కలను తొలగించి, ప్రతిరోజు మొక్కలకు నీరు అందించాలని,వాటి సంరక్షణకు తాగు చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించిన వారికే మా మద్దతు..




**– ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు వినతి..**

**– జమ్మికుంట: ఫిబ్రవరి 09( మన వార్త ప్రతినిధి):**
రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేటు ఉపాధ్యాయుల మరియు లెక్చరర్స్ సమస్యల ను పరిష్కరించినటువంటి వారికే మా మద్దతు ఉంటుందని టిపిటిఎల్ఏ అధ్యక్షులు రహమాన్ అన్నారు. ఆదివారం జమ్మికుంట పట్టణానికి ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ విచ్చేసిన సందర్భంగా వారికి ప్రైవేటు ఉపాధ్యాయుల డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. దీనిలో భాగంగా ప్రైవేటు ఉపాధ్యాయులకు హెల్త్ ఇన్సూరెన్స్ ప్రమాద బీమా, డబుల్ బెడ్ రూమ్ వసతి, ఉద్యోగ భద్రత,ఆరోగ్య భద్రత కల్పించాలని అటువంటి వారికే మా యొక్క మద్దతు ఉంటుందని ప్రసన్న హరికృష్ణకు వినతిపత్రం సమర్పించారు. విషయాలను గమనించిన ప్రసన్న హరికృష్ణ సానుకూలంగా స్పందించి తనను గెలిపించినట్లయితే భవిష్యత్తులో ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడం కోసం తన వంతుగ కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎల్ఏ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, సతీష్, ప్రధాన కార్యదర్శి చల్లూరి సదయ్య , ట్రెజరర్ ఆకుల పద్మ , మీడియా కన్వీనర్ మహమ్మద్ అంకూస్, ఎగ్జిక్యూటివ్ బాడీ సభ్యులు పాల్గొన్నారు.

## జిల్లా అధికార ప్రతినిధిగా ఇస్లావత్ హరిలాల్ నాయక్..



**–నియమక పత్రాన్ని అందజేసిన డిసిసి అధ్యక్షులు మరియు అటవీ కార్పొరేషన్ చైర్మన్ పోదాం వీరయ్య...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 9 ( మన వార్తా ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల పరిధిలోని పోకల గూడెం . గ్రామానికి చెందిన. ఇస్లావత్ హరిలాల్ నాయక్. మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో బిఆర్ఎస్ ని ఎదుర్కొని ఎన్నో అవమానాలు పడి ఎన్నో కేసులు బనాయించినా గానీ మొక్క ఓలే దీక్షతో, కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయికి తీసుకురాటంలో ముందుండి నడిపిన వ్యక్తి మన నాయకుడు అండదండలతో పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేసినందుకు. పార్టీ నా మీద నమ్మకంతో ఈరోజు జిల్లా అధికార ప్రతినిధిగా నాకు పదవి ఇచ్చినందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పోదాం వీరయ్య కి, మరియు పార్లమెంటరీ సభ్యురాలు శ్రీమతి రేణుకా చౌదరి రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మరియు మంత్రులు బట్టి విక్రమార్క కి, మరి యు జిల్లా మంత్రులు తుమ్మల రా నాగేశ్వరావు కి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కి ,నా జీవితం నా జీవితాంతం రుణపడి ఉంటాను, నా కష్టాన్ని గుర్తించి జిల్లాస్థాయిలో నన్ను నడిపిస్తున్న నాయకులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు



**–జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్..**

**ములుగు పిబ్రవరి 9 మనవార్త**
నేడు (అనగా) ఫిబ్రవరి 10న, సోమవారం, ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ లెజిస్లేటివ్ కౌన్సిల్ ( ఎమ్మెల్సీ )టీచర్ కన్స్టిట్యూన్సీ ఎన్నికలు దృష్ట్యా మరియు అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్ లో భాగంగా సోమవారం (ఈ నెల 10న) ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు, ఎన్నికల ప్రవర్తన నియ మావళి అమలులో ఉన్న నేపథ్యం లో ప్రజా వాణి కార్యక్రమం రద్దు చేయడంతో పాటు, ఎమ్మెల్సీ ఎన్నికల పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని,ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయిన తర్వాత యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వ హించడం జరుగుతుందని కలెక్టర్ అట్టి ప్రకటన లో వెల్లడించారు.

## వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ సంస్థ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గా అంబాల రాజ్ కుమార్




**జమ్మికుంట, ఫిబ్రవరి 09( మన వార్త ప్రతినిధి):**
వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ సంస్థ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గా జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల రాజ్ కుమార్ ను నియమిస్తున్నట్లు వరల్డ్ కన్స్యూమర్ రైట్స్ సంస్థ ఫౌండర్ ,ఛైర్మెన్ డా.నలమాస శ్రీకాంత్ గౌడ్ ఆదివారం హనుమకొండ రాధా గార్డెన్స్ లో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంబాల రాజ్ కుమార్ మాట్లాడుతూ వినియోగ దారుడిని మేల్కొలిపే దిశగా పని చేయాలని, ప్రజలను అప్రమత్తం చేసేలా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు అంబాల రాజ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## గిరిజనుల ఆరాధ్య దైవం "శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి



**ఫిబ్రవరి 9 మన వార్తా ప్రతినిధి**

**-ఘనంగా నిర్వహించాలని గిరిజన ముఖ్య నాయకులు చర్చించడం జరిగింది..**

కడ్తాల్ మండలంలో : గిరిజన సేవాలాల్ సేన సంఘం భవనంలో గిరిజన సేవ లాల్ సేన రాష్ట్ర కార్యదర్శి జర్పుల లక్పతి నాయక్, గిరిజన సేవాలాల్ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో "శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్" చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. అనంతరం ముఖ్య నాయకులు ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ , నేనావత్ బిక్య నాయక్, సభావత్ బిచ్యానాయక్, మాట్లాడుతూ ఈనెల 15న నిర్వహించే సేవాలాల్ 286వ జయంతి వేడుకలను. కడ్తాల్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించనున్నట్లు. గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పత్యనాయక్ , హిరాసింగ్, జోహార్ లాల్, శంకర్ నాయక్, బిక్కు నాయక్, శ్రీను, పాండు, హరిలాల్, వినోద్, తులసీరామ్, రాజు, కిషన్, లక్ష్మణ్, తులసి, పాండు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు..



**జమ్మికుంట, ఫిబ్రవరి 09( మన వార్త ప్రతినిధి):** కాంగ్రెసు పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ ప్రణవ్ బాబు - మృణాళిని ల వివాహ మహోత్సవ సందర్భంగా జమ్మికుంట పట్టణంలో హనుమండ్లపల్లి చర్చిలో జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య ఆధ్వర్యంలో చర్చి పాస్టర్ తో ప్రార్దన చేయించారు. వారి దాంపత్య జీవితం నూరేళ్లు చల్లగా ఉండాలని కోరుకుంటూ చర్చిలో భక్తులకు సీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొనగంటి రవీందర్, గుల్లి సతీష్, ఇల్లందుల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేదాద్రి లక్ష్మీనృసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవము



**ఫిబ్రవరి 9 మన వార్తా ప్రతినిధి** కార్యక్రమానికి హాజరైనసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామం శ్రీ శ్రీ వేదాద్రి లక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవాలలోభాగంగాఈరోజు జరుగుతున్న స్వామి వారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలోగౌరవ రాష్ట్ర పర్యాటక మరియు ఎక్సైజ్ శాఖామాత్యులు శ్రీ జూపల్లి కృష్ణారావు మరియుకల్వకుర్తి శాసన సభ్యులు శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి తో కలిసిస్వామి వారి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టి.ఏ.ఎస్. కే. - సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి స్వామి వారి కళ్యాణం అనంతరంస్వామి వారి దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి,లక్ష్మీనృసింహ స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకోవడం జరిగింది.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ప్రధమ వార్షికోత్సవం



**-పోచమ్మ, ముత్యాలమ్మ బోనాలు ఘనంగా సమర్పించారు..**

**గజ్వేల్ ఫిబ్రవరి 09(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం. రామారం గ్రామంలోని ఆరాధ్యదైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ప్రధమ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న పోచమ్మ, ముత్యాలమ్మకు ప్రతి గౌడ కులస్తులు ఇంటి నుంచి బోనాలు తీసుకు వెళ్తూ పోతరాజుల విన్యాసంలో, శివసత్తుల జోష్యం విశేషంగా ఆకట్టుకోగా, పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించారు అనంతరం ఓడి బియ్యం సమర్పించారు దేవత పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమాల్లో గౌడ్ సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వెండి కోరమీసాలు,నేత్రాలు సమర్పించిన గూళ్ళ రమేష్




**శంకరపట్నం:ఫిబ్రవరి09(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం ముత్తారం గ్రామంలో ఆదివారం మైలారం మల్లన్న స్వామికి యాదవ కులస్తులు బోనాలు సమర్పించి పట్నాలు వేశారు. నూతనంగా నిర్మించిన మల్లన్న ఆలయంలో విగ్రహాలు ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు.మహిళలు గ్రామంలో బోనాలతో తరలివెళ్లి ఆలయంలో బోనాలు సమర్పించి పట్నాలు వేశారు.ముత్తారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గూళ్ల రమేష్ స్వామివారికి,అమ్మ వార్లకు వెండి కోర మీసాలు,నేత్రాలు సమర్పించుకున్నారు.గ్రామంలో మైలారం మల్లన్న జాతర సందర్భంగా శోభాయామానంగా జరిగింది.కాగా ఇటీవల కాలంలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గూళ్ల రమేష్ ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు మారవేణి రాజయ్య,యాదవ సంఘం సభ్యులు,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు అరిగే ప్రభాకర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షునిగా గూడూరి నరేష్



**- 45 ఓట్ల మెజారిటీతో ఘన విజయం...**

**గజ్వేల్ ఫిబ్రవరి 09(మన వార్త ప్రతినిధి జీ మురళి)** అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షునిగా గూడూరి నరేష్ కుమార్ 45 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించినారు. ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘం అధ్యక్ష ఎన్నికలు నిర్వహించడం జరిగింది. అధ్యక్షుని పదవి కోసం ఇద్దరు పోటీ చేయగా ఈ పోటీలో నరేష్ కుమార్ గెలుపొందడం జరిగింది. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జై భీమ్ అంటూ నినాదాలు చేస్తూ సంబరాలు నిర్వహించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నా మీద నమ్మకం తోటి నన్ను గెలిపించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం శాయశక్తుల నిరంతరం పోరాటం చేస్తానని గ్రామ ప్రజలకు అన్ని విధాల ముందుంటూ కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్ పి టి సి రాములు, వార్డ్ మెంబర్ రాజు, వార్డ్ మెంబర్ బాబు, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీకాంత్, కరుణాకర్, బాబు, రాజు, ప్రవీణ్ కుమార్, మాజీ అధ్యక్షుడు రాజు, మాజీ అధ్యక్షుడు దుర్గయ్య, తాజా మాజీ అధ్యక్షుడు కరుణాకర్, అంబేద్కర్ సంఘం నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుడిని పరామర్శించిన జక్కని సంజయ్ కుమార్..



**శంకరపట్నం:ఫిబ్రవరి09 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం ఎరడపల్లి గ్రామానికి చెందిన పంజాల చంద్రయ్య అనే గీత కార్మికుడు తాటి చెట్టు నుంచి పడి గాయాలు కాగా అపస్మారక స్థితిలో అన్న తనను కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్చి వైద్య చికిత్సలు చేయించారు.ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అతనిని బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ పరామర్శించారు.ధైర్యంగా ఉండాలని తెలిపారు.ఆయన వెంట బీసీ ఆజాది ఫెడరేషన్ నాయకులు బొంగోని అభిలాష్,న్యాయవాది బొంగోని హరికృష్ణ,పోతునూరి నవీన్,దళిత సంఘం నాయకులు దేవునూరి భాస్కర్,బీసీ యువజన నాయకులు ఇజ్జగిరి కిట్టు, రమేష్,జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## 17వ డివిజన్ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ కి పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆత్మీయ సన్మానం




**నిజాంపేట్, ఫిబ్రవరి 9 ( మన వార్త ప్రతినిధి రాజు)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ గా 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కౌసల్య కాలనీ చిల్డ్రన్ పార్క్ లో ఆత్మీయ సన్మానం కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కె.పి వివేకానంద ,16వ డివిజన్ ఆగం పాండు ముదిరాజ్ మరియు డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆకం రాజు మాట్లాడుతూ నాకు ఈ అవకాశం ఇచ్చిన డివిజన్ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతు అలాగే మన కాలనీ అభివృద్ధిలో ముందుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు బద్రి , బీసీ అధ్యక్షులు చందు డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు కృష్ణ,మహిళా అధ్యక్షురాలు సుజాత , 16వ డివిజన్ అధ్యక్షులు కాదరయ్య 16వ డివిజన్ అధ్యక్షురాలు రజత , సీనియర్ సిటిజన్స్ మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..



**జమ్మికుంట, ఫిబ్రవరి 09( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలోని కాకతీయ హైస్కూల్ 1999-2000 సంవత్సరానికి చెందిన 10వ తరగతి విద్యనభ్యసించిన విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారికి విద్యాభ్యాసం చేసిన గురువులను శాలువా మెమొంటోతో ఘనంగా సన్మానం చేశారు.కాకతీయ విద్యాసంస్థల అధినేత అవిరినేని సుధాకర్ రావు మాట్లాడుతూ కాకతీయ హైస్కూల్ లో పదవ తరగతి చదివిన ఈ బ్యాచ్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను కనబరచడం వల్ల రాష్ట్ర జిల్లా స్థాయిలో పేరు మారుమోగిపోయిందని పేర్కొన్నారు.విద్యార్థులు విద్యతోపాటు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని నేటి భావి జీవితంలో ఉన్నత మైన ఉద్యోగాలు చేస్తున్నారని వారి జీవితకాలం అంతా కూడా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం విద్యార్థులు చిన్నతనంలో వారు చేసిన అల్లరి పనులు అనుభవాలను గుర్తుకు తెచ్చుకొని ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు,రమేష్,రాజేందర్,దయాకర్,లక్ష్మణ్,కొండల్ రెడ్డి,శ్రీనివాస్,సతీష్ తోపాటు విద్యార్థులు వంశీధర్ రావు,విజయ్ భాస్కర్,పిన్ రెడ్డి భాస్కర్ రెడ్డి,సంధ్యా,సుజాత,విజయ్,మురళీ కృష్ణ,సుస్మిత,రమేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధి సహకారం అందిస్తా



**కల్వకుర్తి.ఫిబ్రవరి 9 మన వార్తా ప్రతినిధి** కల్వకుర్తి మండలం జంగారెడ్డిపల్లి గ్రామం నిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయ సందర్శనదేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీకల్వకుర్తి మండలం జంగారెడ్డిపల్లి గ్రామంలో పర్యటించిన.టాస్క్- సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయాన్ని సందర్శించడం జరిగింది,ఈ సంధర్భంగాసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డిమాట్లాడుతూగ్రామంలో పర్యటించడం సంతోషంగా ఉందని,నిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయ అభివృద్ధి కి తనవంతుసహకారంఅందిస్తానని,నియోజకవర్గ వ్యాప్తంగా ఐక్యత ఫౌండేషన్ ద్వారా దేవాలయాల అభివృద్ధికిసహకారంఅందించామని,అందిస్తున్నామని,మున్ముందు కూడా కొనసాగిస్తామని తెలియజేశారు.ఈ సందర్భంగాదేవాలయ కమిటీ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారిని ఘనంగా శాలువాతో సత్కరించి,ధన్యవాదాలు తెలియజేశారు.ఈకార్యక్రమంలోదేవాలయకమిటీసభ్యులుపి.లింగారెడ్డి,అల్వాల్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి, పరమేశ్వర్,బన్నె శ్రీను,బన్నె శ్రీధర్,ఎస్.రాములు,ఎల్.ఆంజనేయులు,రామకృష్ణ లతో పాటు గ్రామస్తులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థికి ఆర్థిక సాయం చేసిన మిత్ర ఫౌండేషన్



**కల్వకుర్తి ఫిబ్రవరి 9 మన వార్తా ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణంలో మిత్ర ఫౌండేషన్ సభ్యులు నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. నిరుపేదలకు సహాయాలం చేస్తున్నారు. అందులో భాగంగా ఈరోజు గాంధీనగర్ కి చెందిన నరహరి అక్షిత అనే యువతి ఇంజనీరింగ్ చదువుతుంది. ఆర్థికంగా వారి కుటుంబనికి చాలా ఇబ్బందులు పడుతుంది. ఈ విషయం మిత్ర ఫౌండేషన్ సభ్యులు తెలుసుకొని ఈరోజు తన బృందంతో ఇంజనీరింగ్ చదువు తున్న విద్యార్థిని ఇంటికి వెళ్లి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అవసరం చేయడం జరిగింది. ఇక మీద ఎలాంటి అవసరం ఉన్న సహాయ సహకారాలు ఉంటాయని మిత్ర ఫౌండేషన్ సభ్యులు అన్నారు. తన కాలేజ్ ఫీజ్ కొరకు మిత్ర ఫౌండేషన్. తరపున5,000/-రూపాయల ఆర్థిక సహాయం చేయడం తో విద్యార్థిని కుటుంబ సభ్యులు మిత్ర ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వాట్సాప్ గ్రూప్ క్రియేటర్ పై కేసు నమోదు..

**జమ్మికుంట, ఫిబ్రవరి 09( మన వార్త ప్రతినిధి):**

వాట్సాప్ గ్రూప్ క్రియేటర్ పై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రవి తెలిపారు. సీఐ వివరాల ప్రకారం కుశాల్ ఫ్లెక్స్, హుజురాబాద్ ఏవైసీ ఆఫీస్ , ప్రణవ్ అన్న యువసేన, హుజురాబాద్ మేధావులు, మేడారం టీవీ ల మొబైల్ వాట్సాప్ గ్రూపులలో గుర్తు తెలియని వ్యక్తి ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ఫ్యాన్ అనే ఒక వాట్సాప్ గ్రూప్ ని క్రియేట్ చేసి దానికి డిపి ఎమ్మెల్సీ బలమూరు వెంకట ఫోటోని పెట్టుకుని ఆ వాట్సప్ గ్రూపులలో కాంగ్రెస్ నేత అయిన పత్తి కృష్ణ రెడ్డి కి సంబంధించిన సమాచారాన్ని దుష్ప్రచారం చేస్తూ ఎమ్మెల్సీ బలమూరు వెంకట ను బదనాం చేస్తున్నారని మున్సిపల్ పరిధిలోని హనుమండ్లపల్లి కి చెందిన పనికిల శ్రీకాంత్ ఆ వాట్సాప్ గ్రూప్ ఎవరు క్రియేట్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాధు చేయగా కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## పట్టభద్రుల ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు ఖాయం..



**-వొడితల ప్రణవ్...**
**-మొదటి ప్రాధాన్యత ఓటు లో 1 నెంబర్ వేయాలి...**

**హుజురాబాద్,ఫిబ్రవరి 09( మన వార్త ప్రతినిధి):**

పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వూట్కూరి నరేందేర్ రెడ్డి భారీ మెజారిటీతో మండలికి వెళ్లడం ఖాయమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన ఆత్మీయ సమ్మేళనం సభకు ఆయన ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అభ్యర్థి(ఆల్ ఫోర్స్) నరేందర్ రెడ్డి తో పాటు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ పట్టభద్రులు ఓటును వృధా చేసుకోవద్దని,ఓటు వేసేటప్పుడు జాగ్రత్తగా వేయాలని సూచించారు. హుజరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా 13వేల పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఎన్.ఎస్.యు.ఐ,యూత్ కాంగ్రెస్,కాంగ్రెస్ అనుభంద సంఘాలు పనిచేసి హుజరాబాద్ నుండి అత్యధిక మెజారిటీ ఇవ్వాలని కోరారు. 42 నియోజకవర్గాలకంటే హుజురాబాద్ నుండే అధిక మెజారిటీ వచ్చేలా కృషి చేస్తామని తెలిపారు. మండలికి వెళ్లిన తదుపరి హుజురాబాద్ నియోజకవర్గానికి విద్యారంగంపై తగిన నిధులు కేటాయించాలని కోరారు. విద్యారంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అధిక ప్రాధాన్యత ఇచ్చిందని దాంట్లో భాగంగానే ఏడాది కాలంలోనే 55,000 మందికి నియామకపత్రాలను అందజేశామని తెలిపారు. 54 ఏళ్ల వయసులో 54 విద్యాసంస్థలను నెలకొల్పడం ద్వారా విద్యారంగం పట్ల నరేందర్ రెడ్డికి ఉన్న శ్రద్ధ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సత్య ప్రసన్న రెడ్డి,హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరి రాజేశ్వరి-స్వామిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ సుగుణాకర్ రెడ్డి,ఆంజనేయ స్వామి దేవస్థాన చైర్మన్ కోలిపాక శంకర్,హుజురాబాద్ మండల అధ్యక్షుడు కిరణ్ కుమార్,హుజురాబాద్ పట్టణ,మండల మహిళా అధ్యక్షురాలు పుష్పలత,రాధ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్, ,సొల్లు బాబు,లావణ్య,లక్ష్మారెడ్డి,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్కుల శ్రీనివాస్, మిద్దోడి రాజు. మాజీ ఎంపీటీసీ సభ్యులు దండ శోభ-విక్రమ్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రాజేంద్ర ప్రసాద్,వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,మైనారిటీ నాయకులు ,అఫ్సర్,ఉస్మాన్ పాష,వివిధ విద్యాసంస్థల ప్రిన్సిపల్ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విద్యారంగ సమస్యలపై కృషి చేస్తా..నరేందర్ రెడ్డి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి కోరారు. ఎన్నో ఏళ్లుగా విద్యారంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని,లైబ్రరీల విషయంలో ప్రణాళికతో ముందుకు వెళ్తానని అన్నారు. హుజురాబాద్ లైబ్రరీకి 70000 తో షెడ్డు వేయడం జరిగిందని,12 సంవత్సరాలుగా గురుకులాల్లో జరగని బదిలీలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక జరిగినాయని ఇది రేవంత్ రెడ్డి పనితీరుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యూనివర్సిటీలకు తగినన్ని నిధులు కేటాయించడంతోపాటు విద్యా వ్యవస్థను చక్కదిద్దుతున్నారని అన్నారు. ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత గుర్తు ఒకటో నెంబర్ పై వేసి ఆశీర్వదించాలని కోరారు.

## వాట్సాప్ గ్రూప్ క్రియేటర్ పై కేసు నమోదు..



**జమ్మికుంట, ఫిబ్రవరి 09( మన వార్త ప్రతినిధి):**

వాట్సాప్ గ్రూప్ క్రియేటర్ పై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రవి తెలిపారు. సీఐ వివరాల ప్రకారం కుశాల్ ఫ్లెక్స్, హుజురాబాద్ ఏవైసీ ఆఫీస్ , ప్రణవ్ అన్న యువసేన, హుజురాబాద్ మేధావులు, మేడారం టీవీ ల మొబైల్ వాట్సాప్ గ్రూపులలో గుర్తు తెలియని వ్యక్తి ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ఫ్యాన్ అనే ఒక వాట్సాప్ గ్రూప్ ని క్రియేట్ చేసి దానికి డిపి ఎమ్మెల్సీ బలమూరు వెంకట ఫోటోని పెట్టుకుని ఆ వాట్సప్ గ్రూపులలో కాంగ్రెస్ నేత అయిన పత్తి కృష్ణ రెడ్డి కి సంబంధించిన సమాచారాన్ని దుష్ప్రచారం చేస్తూ ఎమ్మెల్సీ బలమూరు వెంకట ను బదనాం చేస్తున్నారని మున్సిపల్ పరిధిలోని హనుమండ్లపల్లి కి చెందిన పనికిల శ్రీకాంత్ ఆ వాట్సాప్ గ్రూప్ ఎవరు క్రియేట్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాధు చేయగా కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు పట్టించుకోని అధికారులు..


లోటస్ పాండ్ స్కూల్

**-పాఠశాల ప్రక్కనే పొంచి ఉన్న ప్రమాదం...**
**-అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 09( మన వార్త ప్రతినిధి సంపత్):** జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ స్కూల్ ప్రహరీ గోడను ఆనుకొని ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. దీని చుట్టూ పిచ్చి మొక్కలు తీగలు మొలచి ట్రాన్స్ ఫార్మర్ ను అల్లుకున్నాయి. పాఠశాల ప్రక్కనే వుండటంతో ప్రమాదం పొంచి వుంది. మొక్కల ద్వారా విద్యుత్ ప్రవహించే అవకాశం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి రెండవ శనివారం విద్యుత్ అధికారులు సబ్ స్టేషన్ లలో మరమత్తులు,చెట్ల కొమ్మలు కొట్టే కార్యక్రమం చేస్తూ ఆ సమయంలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నారు. అయినప్పటికీ ట్రాన్స్ ఫార్మర్ల చుట్టూ ఇలా ఉండట%శీ% ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అదేవిధంగా హనుమండ్లపల్లె లోని శంకర్ నందన గార్డెన్స్ ప్రహరి గోడ ప్రక్కన నివాస గృహాల సమీపంలో ట్రాన్స్ ఫార్మర్ కంచలేక ప్రమాదకరంగా తయారైంది. రోడ్డుకు సమాంతరంగా ఉండి దాని చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి ప్రమాదకరం మారింది. కంచె లేకుండా ఇండ్ల సమీపంలో ఉండటం మూలంగా స్థానికులు ,వాహనదారులు పాదచారులు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు నిర్లక్ష్యావైఖరికి నిదర్శనం అని,విద్యుత్ అధికారులు పట్టించు కోవడంలేదని, ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రమాదాల నివారణకు కంచె లేని ట్రాన్స్ ఫార్మర్ల కు కంచెలు ఏర్పాటు చేసి,అల్లుకున్న తీగలను, పిచ్చి మొక్కలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.


శంకర్ నందనా గార్డెన్స్

## జాబ్ చెయ్యడానికి సిటీకెళ్లిన భర్త జల్సాలు

# చివరికి ఏమైంది..!




వివేకానందన్ (షైన్ టామ్ చాకో) సిటీలో ఉద్యోగం చేస్తుంటాడు. భార్య సితార (శ్వాసికా), తల్లి సొంతూరిలో ఉంటారు. అతను వారమంతా సిటీలో ఉంటాడు. వీకెండ్స్లో మాత్రమే ఊరికి వెళుతుంటాడు. అతనికి సిటీలో మరో అమ్మాయి దయానా(గ్రేస్ ఆంటోనీ)తో వివాహేతర సంబంధం ఉంటుంది. అంతేకాదు.. వివేకానందన్కు అమ్మాయిల పిచ్చి ఉండడంతో మరికొంత మంది ఆడవాళ్లను కూడా వేధిస్తుంటాడు. భార్య, ప్రేయసిని హింసిస్తుంటాడు. అతని బాధ తట్టుకోలేక దయాన తన ఫ్రెండ్ సాయంతో వివేకానందన్ భార్యని కలుస్తుంది. అప్పుడు అతని నిజస్వరూపం తెలుసుకున్న వాళ్లంతా అతనికి ఎలా బుద్ధి చెప్పారు? అనేది మిగతా కథ. ఈ సినిమా ప్రముఖ ఓటిటి ఆహాలో ప్రసారం అవుతోంది. మంచి కూల్ డ్రింక్, బిర్యానీతో సినిమా చూస్తూ ఎంజాయ్ చెయ్యండి..

# రోహిత్ సెంచరీ ఇన్నింగ్స్

## కటక్ వన్డేలో భారత్ ఘన విజయం



రెండో వన్డేలోనూ భారత జట్టు అద్భుత విజయం సాధించింది. ఇంగ్లండ్ జట్టు ఇచ్చిన 305 పరుగుల లక్ష్యాన్ని భారత జట్టు 44 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి టార్గెట్ని ఛేదించింది. భారత జట్టు తరుపున రోహిత్ శర్మ 119 పరుగులు చేయగా, శ్రేయాస్ అయ్యర్ 44, కేఎల్ రాహుల్ 10, హార్దిక్ పాండ్యా 10, విరాట్ కోహ్లీ 5, శుభ్మాన్ గిల్ 60 పరుగులు చేసి ఔటయ్యారు. జేమీ ఓవర్టన్ 2 వికెట్లు పడగొట్టాడు. ఆదిల్ రషీద్, గస్ అట్కిన్సన్ చెరో వికెట్ తీశారు. అంతకుముందు కటక్లోని బారాబాటి స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్లో ఇంగ్లాండ్ టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఇంగ్లండ్ జట్టు 49.5 ఓవర్లలో 304 పరుగులకు ఆలౌట్ అయింది. జో రూట్ 69, బెన్ డకెట్ 65 పరుగులు చేశారు. భారత్ తరపున రవీంద్ర జడేజా 3 వికెట్లు పడగొట్టాడు. రోహిత్ సెంచరీ ఇన్నింగ్స్.. కటక్ వన్డేలో భారత్ ఘన విజయం. సిరీస్ మనదే.